క్లుప్తంగా

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



ఆర్మూర్‌టౌన్‌: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. పట్టణంలోని 35వ వార్డులో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ.. ప్రజలు ప్లాస్టిక్‌ వినియోగం తగ్గించి జూట్‌ బ్యాగులు వినియోగించాలని కోరారు. వైస్‌ చైర్మన్‌ షేక్‌మున్ను, కమిషనర్‌రాజు, కౌన్సిలర్‌ ఆకులు సంగీత, మున్సిపల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెలను శుభ్రంగా ఉంచుదాం



బాల్కొండ: పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదామంటూ బాల్కొండ, ముప్కాల్‌, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజలు శ్రమదానం నిర్వహించారు. అంతకుముందు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, మహిళ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి ఇవ్వండి

ఆర్మూర్‌టౌన్‌: ఉత్సవాల్లో తక్కువ శబ్దంతో డీజే ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఆర్మూర్‌ ఎలక్ట్రానిక్స్‌ సౌండ్‌ లైటింగ్‌ యూనియన్‌ సభ్యులు కోరారు. ఈమేరకు వారు బుధవారం పట్టణంలోని ఏసీపీ వెంకటేశ్వరరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు వారు ఏసీపీ సన్మానించారు. యూనియన్‌ సభ్యులు మాట్లాడుతూ.. బతుకమ్మ, దుర్గామాత ఉత్సవాల్లో పెద్ద డీజేలు వస్తే వారిని అదుపులో తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రూల్స్‌ అతిక్రమించి ఎక్కువసౌండ పెడితే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. రజినిష్‌, గణేష్‌, శివ, అనిల్‌, వీనిత్‌, సాయి పాల్గొన్నారు.

4 నుంచి వాటర్‌మన్లకు శిక్షణ

నవీపేట: మండలంలోని యంచ గ్రామంలోని సీపీడబ్ల్యూ స్కీమ్‌ కార్యాలయంలో ఈనెల 4నుంచి 7వరకు వివిధ గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వాటర్‌మన్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ రాము ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాలలోని వాటర్‌మన్లు సకాలంలో శిక్షణకు హాజరుకావాలని ఆయన కోరారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



వర్ని: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తోందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. చందూరు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు. యెండల మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు చేయించుకోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ ద్వారా లక్ష రూపాయలు లబ్ధిపొందిన పలు కుటుంబాలను ఆయన కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ విడతల వారీగా డబ్బులు మంజూరు అవుతాయని భరోసా కల్పించారు. నాయకులు గణేష్‌, చరణ్‌, అర్కల సాయిరెడ్డి, నర్సింలు, శ్రీనివాస్‌, శ్రీను, శేఖర్‌, సుమంత్‌రెడ్డి, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

తాటిచెట్ల నరికివేతపై ఫిర్యాదు

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్‌ మున్సిపల్‌ పరిధిలోని కోటార్మూర్‌లో తాటి చెట్ల నరికివేతపై గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుధవారం ఆర్మూర్‌ ఎక్సైజ్‌ కార్యాలయంలో ఎస్‌ఐ ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. కోటార్మూర్‌లోని విశాఖ కాలనీలో తమ సంఘానికి సంబంధించిన నాలుగు చెట్లను నరికివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. సంఘ ప్రతినిధులు గంగాధర్‌గౌడ్‌, నరేష్‌గౌడ్‌, సాగర్‌గౌడ్‌, శ్రీనివాస్‌ గౌడ్‌, వెంకటేష్‌గౌడ్‌, శ్రీధర్‌గౌడ్‌, మహేందర్‌ గౌడ్‌, నరసగౌడ్‌, లక్ష్మీనారాయణగౌడ్‌, నాగుల రాజేశ్వర్‌గౌడ్‌,కిషోర్‌గౌడ్‌,జనార్దన్‌గౌడ్‌ఉన్నారు.

చికెన్‌ సెంటర్లపై అధికారుల దాడి

బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణంలోని పలు చికెన్‌ దుకాణాల్లో బుధవారం చికెన్‌ విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న బల్దియా అధికారులు దాడులు నిర్వహించారు. గాంధీ జయంతి రోజున మాంసం అమ్మరాదని అధికారులు సూచించినా, కొందరు చికెన్‌ దుకాణదారులు విక్రయిస్తుండటంతో దాడులు చేసినట్లు వారు తెలిపారు. దుకాణాల్లోని మాంసంపై ఫినాయిల్‌ పోసి, దుకాణాలను బంద్‌ చేయించారు.



ఆర్మూర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వన్నెల్‌దేవి లావణ్య, నాయకులు



బోధన్‌లో గాంధీ, శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పద్మాశరత్‌రెడ్డి, నాయకులు, అధికారులు



డొంకేశ్వర్‌లో..



ఆర్మూర్‌ ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో..

మహాత్మాగాంధీకి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్‌: ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లో బుధవారం మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు స్థానిక అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. గాంధీజీ ఉద్యమాలను కొనియాడారు. అనంతరం పలు గ్రామాల్లో స్వచ్ఛ భారత్‌ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. వేల్పూర్‌లో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పలు గ్రామాల్లో లాల్‌ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహం, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



బినోల గ్రామంలో..



నాళేశ్వర్‌ గ్రామంలో..



పచ్చలనడ్కుడలో..



వేల్పూర్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, నాయకులు



రుద్రూర్‌లో..



పోతంగల్‌లో ..



నందిపేట పాలిటెక్నిక్‌ కళాశాలలో..



బాల్కొండ మండల కేంద్రంలో..



నందిపేటలో కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో..



రెంజల్‌లో..



మోస్రాలో.



వర్ని మండల కేంద్రంలో..



మాక్లూర్‌ ఎంపీడీవో కార్యాలయంలో..



ముప్కాల్‌ మండల కేంద్రంలో..

కారోబార్‌ను విధుల్లోకి తీసుకోవాలి



కుర్నాపల్లిలో జీపీ కార్యదర్శితో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు



వేల్పూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో బాలకిషన్‌

ఎడపల్లి(బోధన్‌): కారోబార్‌ను అకారణంగా విధుల్లో నుంచి తొలగించారని, వెంటనే ఆయనను విధుల్లోకి తీసుకోవాలని కుర్నాపల్లి గ్రామస్తులు డిమాండ్‌ చేశారు. మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేశారు. సభకు అధ్యక్షత వహించాల్సిన ప్రత్యేక అధికారి సమావేశానికి గైర్హాజయ్యారు. పంచాయతీ కార్యదర్శి సభలో పాల్గొనగా గ్రామస్తులు ఆయనతో వాగ్వాదానికి దిగారు. కారోబర్‌ పాండు ఎటువంటి తప్పు చేయకున్నా రాజకీయ ఒత్తిళ్లతో అతనిని విధుల నుంచి తొలగించేలా చేశారని గ్రామస్తులు మండిపడ్డారు. ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకునే విధంగా తీర్మానం చేయాలని గ్రామస్తులు కోరగా అందుకు పంచాయతీ కార్యదర్శి ససేమిరా అనడంతో ప్రజలు ఆందోళనకు దిగారు. వెంటనే మాజీ సర్పంచ్‌ భర్త రవీందర్‌ గౌడ్‌ ఫోన్‌లో జిల్లా పంచాయతీ అధికారితో పరిస్థితిని వివరించారు. అనంతరం కార్యదర్శి సురేష్‌ ప్రజలు చెప్పినట్టు తీర్మానం రాశారు.

గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు

వేల్పూర్‌: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా 2025–26 ఏడాదిలో చేపట్టవలసిన పనులపై బడ్జెట్‌ రూపొందించి అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల సమక్షంలో ఆమోదించారు. స్వచ్ఛ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వేల్పూర్‌ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో బాలకిషన్‌, కార్యదర్శి వినోద్‌ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



పెర్కిట్‌(ఆర్మూర్‌): మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాలలో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించారు. పాఠశాల ఆవరణలో వాటిని ఏర్పాటు చేసి, బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో బతుకమ్మను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపల్‌ మహమ్మద్‌ మీన్హాజ్‌, డైరెక్టర్లు విజయ్‌ కర్తన్‌, మోహిసిన్‌ జాబ్రి, నాగేశ్వర్‌ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ శ్రేణులు భారీగా తరలి రావాలి

బోధన్‌టౌన్‌(బోధన్‌): కాంగ్రెస్‌ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్‌ కుమార్‌గౌడ్‌ ఈనెల 4న మొదటిసారి జిల్లాకు వస్తుండటంతో ఆయనకు స్వాగతం పలకడానికి బోధన్‌ నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని రైస్‌మిల్‌ అసోసియేషన్‌ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడికి స్వాగతం పలకడానికి, జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. నాయకులు మహిపాల్‌రెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్‌రావ్‌, రవి, గంగాశంకర్‌, నరేందర్‌రెడ్డి, పాషామోయినొద్దీన్‌, అల్లె రమేష్‌, దాము ఉన్నారు.

కోటగిరిలో..



కోటగిరిలో మాట్లాడుతున్న కాసుల బాలరాజు

రుద్రూర్‌: జిల్లాకేంద్రంలో ఈ నెల 4న జరిగే పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ గౌడ్‌ బహిరంగ సభకు ఉమ్మడి కోటగిరి మండలం నుంచి కాంగ్రెస్‌ శ్రేణులు భారీగా తరలిరావాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్‌ చైర్మన్‌ కాసుల బాల్‌రాజ్‌ పిలుపునిచ్చారు. కోటగిరిలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్‌ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు షాహీద్‌ హుస్సేన్‌, శంకర్‌ పటేల్‌, హన్మంతు, కొట్టం మనోహర్‌, గంధపు పవన్‌కుమార్‌, కూచి సిద్దు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం..



బాల్కొండ: హైకోర్టు జడ్జి అలిశెట్టి లక్ష్మి నారాయణను హైదరాబాద్‌లో బుధవారం ముప్కాల్‌ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1986–87 ఎస్సెస్సీ బ్యాచ్‌ విద్యార్థులు సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మి నారాయణ సైతం ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదివారని, గత నెల నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయనకు సేవా పురస్కారరం ప్రకటించామన్నారు. కానీ జడ్జీ హాజరుకాలేకపోవడంతో ఆయనకు కలిసి అందజేసినట్లు తెలిపారు. సతీష్‌రెడ్డి, రమేష్‌ రెడ్డి, బండి రాజేశ్వర్‌, కోట ధర్మరాజు, గిరిధర్‌, హుస్సేన్‌, కమాలకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఎంబీబీఎస్‌ సీటు

- ఆర్థికసాయం కోసం ఎదురుచూపు

రుద్రూర్‌: కోటగిరికి చెందిన నిఖిత ఇటీవల ఎంబీబీఎస్‌ సీటు సాధించింది. కానీ ఆమె తల్లితండ్రులు అనిత, యాదు నిరుపేదలు కావడంతో హాస్టల్‌లో ఉండి చదవడానికి భారీగానే ఖర్చవుతుందని విద్యార్థిని ఆవేదన చెందుతోంది. పేదరికాన్ని జయంచి ఎంబీబీఎస్‌ సీటు ఫ్రీగా సాధించినప్పటికి తన చదువు సాఫీగా పూర్తి కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తన చదువుకు దాతలు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తోంది.నిఖిత తండ్రి సెల్‌ నెంబర్‌ 99514 42621కు ఫోన్‌ పే లేదా గూగుల్‌ పే చేయాలని కోరుతున్నారు.

108 అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

రుద్రూర్‌: పోతంగల్‌ మండలం జల్లాపల్లి గ్రామానికి చెందిన గంగామణికి బుధవారం పురిటినొప్పులు రావడంతో ఆమెను 108 అంబులెన్స్‌లో బాన్సువాడ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో సిబ్బంది ఆమె ప్రసవం చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం వారిని బాన్సువాడ ఆస్పత్రిలో చేర్పించారు.

సంక్షిప్తం

ఆయుర్వేద వైద్యశిబిరం



బోధన్‌రూరల్‌: మండలంలోని ఏరాజ్‌పల్లి, మిట్టాపూర్‌ గ్రామాల్లో బుధవారం ఇస్కాన్‌ సంస్థ బోధన్‌ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యులు దత్తు, గుమ్మడివెల్లి శ్రీనివాస్‌ గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టర్‌ గిర్దావర్‌ గంగారెడ్డి, బోధన్‌ ఇస్కాన్‌ ధ్యాన కేంద్ర నిర్వాహకులు అశోకాత్మ నితైదాస్‌, రత్నమై రాధికా దేవి, కేశవ్‌ కరుణానిధి దాస్‌, గోవిందా దాస్‌, నార్ల గంగ స్వామి ప్రభు, నర్సింలు ప్రభు పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు




డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): పీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌ కుమార్‌గౌడ్‌ను బుధవారం హైదరాబాద్‌లో డొంకేశ్వర్‌ మండల కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గుద్దేటి హరిదాస్‌, సంజీవ్‌రాజు, బాపురావు, దేవన్న, తదితరులున్నారు.

రక్తదాన శిబిరం



పెర్కిట్‌(ఆర్మూర్‌): ఆలూర్‌లో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 60 మంది యువకులు రక్తదానం చేశారు. సంస్థ సభ్యులు అరుణ్‌, నారా గౌడ్‌, రమేష్‌, వెంకటరమణ, మల్లేష్‌, ఉదయ్‌, నవనీత్‌, సంజీవ్‌, గంగాధర్‌,గంగారెడ్డి,లక్ష్మీనారాయణ, సుదర్శన్‌, ముత్యం, నాయకులు ముక్కెర విజయ్‌, ములాకిడి శ్రీనివా స్‌ రెడ్డి, రెడ్‌ క్రాస్‌ సొసైటీ సభ్యులు ఆంజనేయులు, చిన్న పోతన్న, సంకేత్‌, వినయ్‌ ఉన్నారు.

ఆర్మీజవాన్‌కు సన్మానం



నందిపేట్‌(ఆర్మూర్‌): మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామానికి చెందిన నన్నెం హన్మంత్‌ ఆర్మీలో పనిచేసి, ఇటీవల పదవీ విరమణ పొందారు. బుధవారం ఆయన స్వగ్రామానికి రాగా, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారు. తోట గణేష్‌, రాజు, చిన్న రాజేష్‌, ఉప్పరి గంగాధర్‌, బోజారెడ్డి, నన్నెం సదానంద్‌, కారోబార్‌ నంబూద్రి ప్రసాద్‌ పాల్గొన్నారు.

నీలాక్యాంపులో ఒకరికి డెంగీ

రెంజల్‌(బోధన్‌): మండలంలోని నీలాక్యాంపులో జ్యోతి అనే మహిళ డెంగీ వ్యాధితో బాధపడుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. క్యాంపులోని పలు కాలనీలలో పారిశుధ్య సమస్య ఉందని, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని వివరించారు. అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కర్లింగ్‌ పోటీలకు ఎంపిక

వర్ని: మండలంలోని కునిపూరు గ్రామానికి చెందిన రావూట్ల ప్రత్యూష జాతీయస్థాయి కర్లింగ్‌ పోటీలకు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 3నుంచి 5వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌ గాంధీ ఇండోర్‌ స్టేడియంలో నిర్వహించనున్న పోటీలకు తెలంగాణ నుండి 8మంది క్రీడాకారులు ఎంపిక కాగా వీరిలో ప్రత్యూష ఉన్నట్లు తెలిపారు.

సీఐకి సన్మానం

బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణానికి నూతనంగా వచ్చిన రూరల్‌ సీఐ విజయ్‌ని బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్‌ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు మిసాలె నగేష్‌, నిఖిల్‌, విగ్నేష్‌, అనీల్‌ తదితరులు ఉన్నారు.

ప్రశంసాపత్రం అందజేత

బోధన్‌టౌన్‌(బోధన్‌): నిజామాబాద్‌లో ఆదివారం నిర్వ హించిన ఇంపాక్ట్‌ శిక్షణ కా ర్యక్రమంలో ఉత్తమ ట్రెయినర్‌గా మండలానికి చెందిన అలిమెల శ్రీదేవిరావ్‌ ఎంపిక అయ్యారు. ఈసందర్భంగా ఇంపాక్ట్‌ నేషనల్‌ ప్రెసిడెంట్‌ శ్రీనివాస్‌ సోను ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందించారు. సభ్యులు లాబిషెట్టి మహేష్‌, వజ్జానవనీత, శ్రీనివాస్‌రావ్‌లు ఉన్నారు.

గోశాలలో గోపూజ



బోధన్‌రూరల్‌: పట్టణంలోని శ్రీఏకచక్రేశ్వర గోశాలలో గోరక్ష సేవాసమితి ప్రతినిధులు, భక్తులు బుధవారం గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గోమాతలకు ప్రత్యేక ఆలకరణలు చేసి పూజలు నిర్వహించారు. నేపాల్‌ సింగ్‌, వినోద్‌ పట్వారి, గోశాల సభ్యులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (ఆర్మూర్‌)

స్క్రీన్‌-1 -	దేవర (తెలుగు) - 9.30, 4.05 10.40, మత్తు వదలరా - 2 (తెలుగు) - 1.05, 7.40
స్కీన్‌-2 -	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్కీన్‌-3 -	దేవర (తెలుగు) - 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్కీన్‌-4 -	సత్యం సుందరం- 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)

స్క్రీన్‌-1	దేవర పార్ట్‌-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్‌-2	దేవర పార్ట్‌-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్‌-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)

స్క్రీన్‌-1	దేవర పార్ట్‌-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్‌-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్‌-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్‌	దేవర పార్ట్‌-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్‌	దేవర పార్ట్‌-1(తెలుగు)
విజయ్‌	దేవర పార్ట్‌-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్‌	ధరలు (కిలోకు)	డ్రెస్డ్‌	200
		లైవ్‌	140
స్కిన్‌లెస్‌	240	మటన్‌	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్‌	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్‌	72,335		

– నిజామాబాద్‌ బిజినెస్‌